RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

AKSHARA VEDAM TELUGU DAILY

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

చీఫ్ ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ -పొన్నం ప్రసాద్ గౌడ్

9666992524

Published at Karimnagar circulated in : Telangana | సంచిక : 365 | సంపుటి : 02 | బుధవారం 26-11-2025 | పేజీలు -8 | వెల: రూ. 05.00


**డిసెంబర్ 11, 14,17 మూడు తేదీల్లో విడతలుగా నిర్వహణ**


## మోగిన పంచాయతీ ఎన్నికల

# నగారా

**రేపటి నుంచి తొలి విడత నామినేషన్ల స్వీకరణ**








### నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల సంఘం

- ఉదయం 7 గంటల నుంచి
- మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్
- 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాలు
- తక్షణమే మోడల్ కోడ్ కండక్ట్ అమలు
- డిసెంబర్ 27న ముగియనున్న ఎన్నికల ప్రక్రియ
- 299 వార్డులు, 32 జీపీల్లో ఎన్నికలు వాయిదా :
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

నవంబర్-25 (అక్షర వేదం

హైదరాబాద్ నవంబర్-25 (అక్షర వేదం రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. అనంతరం ఎన్నికల ప్రక్రియను ఆమె వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల్లో 12,728 సర్పంచ్ స్థానాలకు, 1,12,242 వార్డు స్థానాలకు మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు చెప్పారు. డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత,

-మిగతా 2 లో

# మూడో డిస్కంకు ఓకే

## జీహెచ్ఎంసీలో 27 మున్సిపాల్టీలు విలీనం



- కొత్త పరిశ్రమలకు క్యాప్టివ్
- పవర్ పరిమితులు ఎత్తివేత
- పునరుత్పాదక ఇంధనానికి పెద్దపీట
- ఆర్టీపీఎస్ నిర్మాణం ఎన్టీపీసీకే
- ఐటీఐలు ఏటీసీలుగా మార్పు
- పలు అంశాలకు ఆమోదం తెలిపిన మంత్రివర్గం:
- వివరాలు వెల్లడించిన మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్ నవంబర్-25 (అక్షర వేదం రాష్ట్రంలో మూడో డిస్కం ఏర్పాటుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు) సహా ఇతర స్కీంల ద్వారా సబ్సిడీలు పొందే కనెక్షన్ల నిర్వహణను ఇప్పుడున్న తెలంగాణ రాష్ట్ర ఉత్తర, దక్షిణ డిస్కంలే నిర్వహిస్తాయి. నూతనంగా ఏర్పడే సెంట్రల్ డిస్కం పరిధిలోకి వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్, మిషన్ భగీరథ, సురక్షిత మంచి నీటి పథకాలు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లరు సీవరేజ్ బోర్డ్ పవర్ కనెక్షన్లు వస్తాయని మంత్రివర్గం పేర్కొంది. మంగళవారంనాడిక్కడ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. దీనిలో పలు కీలక అంశాలను ఆమోదించారు.

-మిగతా 2 లో



## అయోధ్య రామాలయంలో ధ్వజారోహణం

- కాషాయ పతాకాన్ని ఎగురవేసిన ప్రధాని మోడీ
- ఈ జెండాపై సూర్యుడు, ఓం, కోవిదార చెట్టు చిత్రాలు

లక్నో

అయోధ్యలోని రామాల యంలో ప్రధాని మోడీ మంగళవారం కాషాయ పతాకం ధర్మ ధ్వజాన్ని ఎగురవేశారు. రామాలయ నిర్మాణం పూర్తయినందుకు గుర్తుగా ఈ పతాకా విష్కరణ జరిగింది. పది అడుగుల ఎత్తు, 20 అడుగుల పొడవు వున్న త్రిభుజాకారపు కాషాయ పతాకాన్ని మోడీ ఆవిష్కరించారు. ఈ జెండాపై సూర్యుడు, ఓం, కోవిదార చెట్టు చిత్రాలు వున్నాయి. ఈ ధ్వజారోహణ కార్య క్రమంలో ప్రధాని మోడీతో పాటు ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌లు పాల్గొన్నారు. అనంతరం మోడీ అక్కడున్నవారిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈనాడు భారతదేశ సాంస్కృతిక చైతన్యంలో మరో మలుపును ఈ నగరం వీక్షిస్తోంది. రామ జన్మభూమి ఆలయ శిఖరానికి జరిపే ఈ కీలకమైన ధ్వజారోహణ ఘట్టం విశిష్టమైనది, ప్రత్యేకమైనదని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడారు. రామరాజ్యం విలువలు కాలాతీతమైనవని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని వేలాదిమంది భక్తులు ఉదయం నుండే అయోధ్యకు పోటెత్తారు.

-మిగతా 2 లో



## భవిష్యత్‌పై విశ్వాసం కల్పించేలా బ్రాండింగ్

- అంతర్జాతీయ కంపెనీల పెట్టుబడులను ఆకర్షించేలా ఉండాలి
- తెలంగాణ గతం.. వర్తమానం.. భవిష్యత్‌లను ప్రతిబింబించాలి
- చరిత్ర, ప్రకృతి, పర్యావరణం, కళలు, ప్రముఖులను ప్రచారంలో వినియోగించాలి
- తెలంగాణ బ్రాండింగ్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్-25 (అక్షర వేదం అంతర్జాతీయ సంస్థల పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్ నిలిచేలా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిలవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. డిసెంబరు 8, 9వ తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న సమ్మిట్‌కు సంబంధించి బ్రాండింగ్‌పై హైదరాబాద్‌లోని తన నివాసంలో మంగళవారం రాత్రి సీఎం సమీక్ష నిర్వహించారు. గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించి వివిధ సంస్థలు రూపొందించిన ప్రచార

-మిగతా 2 లో



## ఈనెల 30న ఆల్ పార్టీ మీటింగ్

- డిసెంబర్ 1 నుంచి పార్లమెంటు..
- ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించే అవకాశం
- ప్రతిపక్ష పార్టీలు అభ్యంతరాలు వ్యక్తం

న్యూఢిల్లీ నవంబర్-25 (అక్షర వేదం డిసెంబర్ 1 నుంచి పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం ఆల్ పార్టీ మీటింగ్ కు పిలుపునిచ్చింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈనెల 30వ తేదీన అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించే అవకాశం ఉన్నది.కాగా, పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1 నుంచి 19 వరకు కొనసాగనున్నాయి. ఈ మూడు వారాల సెషన్‌లో మొత్తం 15 సిట్టింగ్‌లు ఉంటాయి. ఈ సమావేశాలు కీలకమైన సమయంలో జరుగుతుండటం వల్ల చర్చలు రసవత్తరంగా మారే అవకాశం ఉంది.

-మిగతా 2 లో



## రేవంత్ రెడ్డి అవినీతి కోసమే హిల్ట్ పాలసీ

- రేవంత్ రెడ్డి ఒక్క దెబ్బతో అదానీ, అంబానీలను క్రాస్ చేయాలని అనుకుంటున్నాడు..
- రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతూ రేవంత్ సర్కార్ హిల్ట్ పాలసీకి నిర్ణయం తీసుకుంది
- 50-60 ఏళ్లుగా హైదరాబాద్‌లో 21 పారిశ్రామికవాడలు ఏర్పడ్డాయి
- దాదాపు 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నారు
- కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ నవంబర్-25 (అక్షర వేదం రేవంత్ రెడ్డి అవినీతి కోసమే హిల్ట్ పాలసీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ అని అన్నారు. విద్యార్థులు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతూ రేవంత్ సర్కార్ హిల్ట్ పాలసీకి నిర్ణయం తీసుకుందని కేటీఆర్ అన్నారు.ఒకప్పుడు పరిశ్రమలు, ప్రజల ఉపాధి కోసం ఇచ్చిన భూములను ప్రైవేటు వ్యక్తులు అపార్ట్‌మెంట్లు కడతామంటే ప్రభుత్వం

-మిగతా 2 లో

## ఢిల్లీపై బూడిద మేఘాలు

- వర్క్‌ఫ్రం హౌం ప్రకటించిన సర్కార్
- విమాన రాకపోకలకు అంతరాయం
- ఆందోళన అక్కర్లేదు: పౌరవిమానయాన శాఖ




న్యూఢిల్లీ నవంబర్-25 (అక్షర వేదం ఆఫ్రికాలోని ఇథియోపియా లో హేలీ గుబ్బి అగ్నిపర్వతం పేలడంతో..దాని తాలుకు బూడిద మేఘా లు భారత్ వైపు కదిలొచ్చాయి. ఇవి గుజరాత్, ఢిల్లీ-ఎన్‌సీఆర్, రాజస్థాన్, మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు విస్తరించాయి.ఈ మేఘాలు భారత గగన తలం దాటిపోయే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు వెల్లడించారు. చైనా దిశగా కదులుతున్నట్లు తెలిపారు. విమాన సర్వీసులపై ప్రభావం బూడిద మేఘాలతో విమాన సర్వీసులకు అంతరాయం కలగడంపై పౌరవిమానయానశాఖ

-మిగతా 2 లో

## ఆ ఒక్క మెయిల్‌తో 'ఐబొమ్మ' రవిని పట్టేశాం

- కరీబియన్ దీవుల్లో రవి టీమ్
- నెదర్లాండ్స్‌లో సర్వర్లు
- వివరాలు తెలిపిన సైబర్ క్రైమ్ అడిషనల్ సీపీ శ్రీనివాస్

హైదరాబాద్ నవంబర్-25 (అక్షర వేదం ఐబొమ్మ పైరసీ, సైట్ నిర్వహణ, పైరసీ పిన్ కింగ్ రవిని హైదరాబాద్ ఎలా రప్పించారు, ఎలా పట్టుకున్నారు అనేదానిపై సైబర్ క్రైమ్ అడిషనల్ సీపీ శ్రీనివాస్ మీడియాకు వివరాలు తెలిపారు. సినిమా పైరసీ ద్వారా రవి ఏ విధంగా డబ్బు సంపాదించాడు అనేదానిపై మంగళవారం పోలీసులు వివరించారు. అతని స్నేహితుడు నిఖిల్ ద్వారా రవిని ట్రాప్ చేశామని అడిషనల్ సీపీ శ్రీనివాస్ తెలిపారు. ఐబొమ్మ, బప్పమ్ పోస్టర్లను నిఖిల్



-మిగతా 2 లో

# అయోధ్య రామాలయంలో ధ్వజారోహణం


మొదటి తరువాయి



జై శ్రీరామ్ నినాదాలు నగరమంతా ప్రతిధ్వనించాయి. ప్రధాని పర్యటనను పురస్కరించుకుని నగరంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు 7వేలమంది బలగాలను నగరంలో మోహరించారు.

# ఢిల్లీపై బూడిద మేఘాలు

మొదటి తరువాయి



స్పందించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా విమాన కార్యకలాపాలు సజావుగానే సాగుతున్నట్టు వెల్లడించింది. ముందు జాగ్రత్త చర్యగా కొన్ని విమానాలను దారిమళ్లించినట్టు తెలిపింది. ప్రయాణికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఓ ప్రకటనలో పేర్కొంది. ఇప్పటికే వాయుకాలుష్యంతో నిండిన దేశ రాజధాని ఢిల్లీని ఈ బూడిద మేఘాలు భయపెట్టాయి. ఉద్యోగులు ఇంటి వద్ద నుంచే వర్క్‌ఫ్రంహౌం చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.

# ఆ ఒక్క మెయిల్‌తో 'ఐబొమ్మ' రవిని పట్టేశాం

మొదటి తరువాయి



తయారు చేసేవాడని వెల్లడించారు. గేమింగ్, బెట్టింగ్ యాప్స్ ద్వారా రవి డబ్బు సంపాదించాడని, రవి భార్యను తాము సంప్రదించలేదని, రవి భార్య ఇచ్చిన సమాచారంతో అతడిని పట్టుకున్నాం అనేది అబద్ధమని శ్రీనివాస్ తెలిపారు. మరికొన్ని పైరసీ వెబ్ సైట్లు నడుస్తూనే ఉన్నాయని, వాటి నిర్వాహకులను కూడా పట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. రవి టీమ్ అంతా కరీబియన్ దీవుల్లో ఉండగా, సర్వర్లన్నీ నెదర్లాండ్స్‌లో ఉన్నాయన్నారు. బెట్టింగ్ యాప్ ద్వారా వచ్చిన డబ్బులు యాడ్‌బుల్ కంపెనీకి తరలించాడని, ప్రతి వారం ఓ దేశానికి ప్రయాణించే వాడని, రూ.80 లక్షలు పెట్టి సెయింట్ కిట్స్ పౌరసత్వం కూడా కొన్నాడన్నారు. రవికి కాన్ఫిడెన్స్ ఎక్కువని, ఈజీ మనీ కోసం సినిమాలను పైరసీ చేశాడని తెలిపారు. బెట్టింగ్, గేమింగ్ యాప్స్ ప్రమోషన్ ద్వారా రూ.20 కోట్ల వరకు సంపాదించాడని చెప్పారు. మూవీ రూల్జ్, తమిళ్ ఎంవీ లాంటి పలు పైరసీ సైట్ల నిర్వాహకులను కూడా పట్టుకుంటామని శ్రీనివాస్ చెప్పారు. ఆన్‌లైన్‌లో గెట్టింగ్ అప్ అనే యాప్ ఉందని, హోస్టింగ్ సైట్‌కి సంబంధించి సైబర్ ఇన్‌స్పెక్టర్ ఒకసారి మెయిల్ పెట్టారని, దానికి స్పంచింది రవి ఇది ఎవరిది అని అడిగారన్నారు. అప్పటివరకు తమకు ఐబొమ్మ రవి అని తెలియదని, మీ దగ్గర ఏం ఆధారాలు ఉన్నాయి అని మమ్మల్ని అడగడంతో తమకు డౌట్ వచ్చిందన్నారు. రవి భార్య కానీ రవి బంధువులు కానీ ఎవరూ తమకు కాంటాక్ట్‌లో లేరన్నారు. రవి గురించి సమాచారం వేరే రకంగా వచ్చిందని, నెల రోజుల నుంచి అన్ని విధాలా విచారణ చేశామని, ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. నిజానికి రవి దొరుకుతాడని తమకు గ్యారెంటీ లేదని, డేటాను అనాలసిస్ చేసుకుంటూ పోతే ఒక వ్యక్తి దొరికాడని తెలిపారు. దాని ద్వారా ముందుకెళ్తే రవి దొరికాడని అడిషనల్ సీపీ తెలిపారు. ఇదిలావుండగా, సైబర్ నేరస్థులకు సహకరిస్తూ, బ్యాంక్ ఖాతాలు అందిస్తున్న 8మంది ముఠా సభ్యులను అరెస్టు చేశామని, రాజస్థాన్‌కు చెందిన కన్నయ్య, రమేష్, పూనం అనే ముగ్గురు సైబర్ క్రైమ్ నిందితులు పరారీలో ఉన్నారని అడిషనల్ సీపీ తెలిపారు.

# ఈనెల 30న ఆల్ పార్టీ మీటింగ్

మొదటి తరువాయి



ముఖ్యంగా, 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) పై పలు ప్రతిపక్ష పార్టీలు అభ్యంతరాలు వ్యక్తం చేశాయి.

# మోగిన పంచాయతీ ఎన్నికల నగారా

మొదటి తరువాయి

డిసెంబర్ 17న మూడవ విడత పోలింగ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహించి, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నామని వివరించారు. ఉప సర్పంచ్ ఎన్నికను కూడా అదే రోజు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) మంగళవారం నుంచే అమల్లోకి వచ్చిందని రాణి కుముదిని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు మొదటి సారి సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటికీ అక్టోబర్ 9న షెడ్యూల్‌పై హైకోర్టు స్టే విధించినట్టు తెలిపారు. ప్రస్తుతం రెండవ సారీ విడుదల చేస్తున్న నోటిఫికేషన్ ప్రక్రియ అమల్లో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. నోటా అమల్లో ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. బందోబస్తు, రవాణా తదితర కారణాల వల్ల మూడు



దశల్లో ఎన్నికలను నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ప్రతి దశకు రెండు రోజుల వ్యవధి ఇచ్చామని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా నిర్వహిస్తు న్నందున వ్యవధి వల్ల మొదటి దశ ఎన్నికల ఫలితాలు తర్వాతి ఎన్నికల పై ఉండవని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,236 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు తొలి దశలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలి పారు. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్ని కలకు డిసెంబర్ 3 నుంచి నామినేష న్లు స్వీకరించనున్నట్టు వివరించారు. రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు,38,350 వార్డులకు,మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్ నిర్వ హించనున్నట్టు వెల్లడించారు.రాష్ట్రం లోని 299వార్డులు, 32 గ్రామ పంచాయతీల్లో కోర్టు కేసులు, ఇతర వివాదాల వల్ల ఎన్నికలు వాయిదా పడ్డాయని తెలిపారు. అందులో ములుగు జిల్లా మంగపేట మండలంలోని 25 గ్రామాలు, కరీంనగర్ జిల్లా వి.సైదాపూర్ మండలంలోని 2 గ్రామాలు, ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండలంలో 4 గ్రామాలు, పెనుబల్లి మండలంలో ఒక గ్రామం ఉన్నాయని తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు ఆగిన పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల జీపీ మహేశ్‌భగవత్,, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మూడో డిస్కంకు ఓకే

మొదటి తరువాయి

ఆ వివరాలను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మీడియాకు వివరించారు. ఆయనతోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు.

## జీహెచ్‌ఎంసీలో 27 మున్సిపాల్టీలు విలీనం

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) పరిధిలోకి కోర్ అర్బన్ ఏరియాలో ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) ను ఆనుకొని ఉన్న 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను విలీనం చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నిర్ణయం వల్ల పెద్ద అంబర్‌పేట, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయాంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచా రం, ఘట్‌కేసర్, గుండ్ల పోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట్, బోడుప్పల్, నిజాం పేట్, ఫిర్జాదీగూడ,



జవహర్‌నగర్ మున్సిపాల్టీలను జీహెచ్‌ఎంసీ లో విలీనం అవుతాయి. దీనికి అవసరమైన జీహెచ్‌ఎంసీ యాక్ట్, తెలంగాణ మున్సిపల్ యాక్ట్‌లకు సవరణలు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

## పునరుత్పాదక ఇంధనానికి పెద్దపీట

రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, రాబోయే పదేండ్లకు అవసరమయ్యే విద్యుత్ సరఫరా, ఉత్పత్తి అంచనాలపై ఇంధనశాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రివర్గానికి వివరించారు. దీనిపై చర్చించి కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుదుత్పత్తి, విని యోగాన్ని పెంచాలని నిర్ణయించారు. దానిలో భాగంగా మరో మూడువేల మెగావాట్ల సోలార్ పవర్ కొనుగోలు, రెండు వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ కొనుగోళ్లకు ఐదేండ్ల కాల పరి మితితో టెండర్లు పిలవాలనే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమో దం తెలిపింది. రాష్ట్రంలో పలుచోట్ల పంప్డ్‌స్టోరేజ్ పవర్ ప్లాంట్ల ను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయనీ, దాదాపు 10వేల మెగావాట్ల వరకు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతులు ఇచ్చేందుకు మంత్రి వర్గం సంసిద్ధత వ్యక్తం చేసింది. అయితే డిస్కంల వద్ద ఇప్పటికే ఉన్న ఒప్పందాలను కూడా పరిశీలించాలని సూచించారు. పంప్డ్ స్టోరేజ్ విద్యుదుత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ముందుగా మన డిస్కంలకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుందని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు.

# భవిష్యత్‌పై విశ్వాసం కల్పించేలా బ్రాండింగ్

మొదటి తరువాయి

చిత్రాలు, వీడియోలను ముఖ్యమంత్రి వీక్షించి పలు మార్పులు చేర్పులు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ ఫ్యూచర్ సిటీలో విభాగాల వారీగా మనం చేపట్టే పనులకు సంబంధించిన ప్రతి అంశాన్ని ప్రచారంలో ప్రముఖంగా ఉండేలా జాగ్రత్త పడాలని సూచించారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సమగ్రంగా వివరించాలన్నారు. హైదరాబాద్‌కు అనుకూలాంశాలైన ఇన్నర్ రింగు రోడ్డు, అవుటర్ రింగు రోడ్డు, రానున్న రీజినల్ రింగు రోడ్డు, బందరు పోర్ట్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే, రైలు మార్గం, డ్రైపోర్ట్‌తోపాటు తెలంగాణలోని కళా, సాంస్కృతిక, భాష, వాతావరణ అనుకూలతను వివరించాలని సీఎం తెలిపారు. రాష్ట్రంలో 1999 నుంచి ఇప్పటి వరకు ఎన్ని ప్రభుత్వాలు మారినా విధానపరమైన నిర్ణయాల్లో ఎలాంటి మార్పులేని అంశాన్ని, పెట్టుబడుల విషయంలో మద్దతుగా నిలుస్తున్న విషయాన్ని బలంగా నొక్కి చెప్పాలని సీఎం సూచించారు. తెలంగాణ బ్రాండింగ్‌కు సంబంధించి మన రాష్ట్రానికే పరిమితమైన, వైవిధ్యమైన రామప్ప ఆలయంలోని నంది, సమ్మక్క సారక్క జాతర, నల్లమల్ల పులులు, మహబూబ్‌నగర్ జిల్లాకే ప్రత్యేకమైన ఎద్దులు, తెలంగాణ నుంచి జాతీయ రాజకీయాలను శాసించిన పి.వి.నరసింహారావు వంటి ప్రముఖులు, కళాకారులు, క్రీడాకారులు, అంతర్జాతీయ కం పెనీలకు నాయకత్వం వహిస్తున్న ప్రముఖులు ఇలా ప్రతి ఒక్క దానికి బ్రాండింగ్‌లో చోటు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ వేదికలను బ్రాండింగ్‌కు సమర్థంగా వినియోగించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, శ్రీనివాసరాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఉన్నతాధికారులు జయేశ్ రంజన్, సంజరు కుమార్, సందీప్ కుమార్ సుల్తానియా, శశాంక, ఇ.వి.నరసింహారెడ్డి, ముష్రాఫ్ అలీ, సర్ఫరాజ్ అహ్మద్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి అవినీతి కోసమే హిల్ట్ పాలసీ

మొదటి తరువాయి

అనుమతినిస్తోందని తెలిపారు. 50-60 ఏళ్లుగా హైదరాబాద్‌లో 21 పారిశ్రామికవాడలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రజల భూములు తీసుకుని ప్రభుత్వం పరిశ్రమలకు ఇచ్చిందని చెప్పారు. నగరం విస్తరిస్తున్న కొద్దీ పరిశ్రమలు మధ్యలోకి వచ్చాయని తెలిపారు. మేం అధికారంలో ఉన్నప్పుడు కూడా పారిశ్రామిక భూముల రెగ్యులరైజేషన్ ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. కాలుష్యం లేని పరిశ్రమలు లేదా కంపెనీలు ఏర్పాటు చేయాలని సూచించామని చెప్పారు. అందుకే మేం గ్రిడ్ పాలసీ తీసుకొచ్చామని చెప్పారు. గతంలో 50 శాతం ఐటీ ఆఫీసులకు, 50 శాతం ఇతర అవసరాల కోసం ప్రభుత్వానికి తగిన ఫీజులు కట్టినంకనే అవకాశం ఇచ్చామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రైవేటు వ్యక్తుల లాభం కోసం ధారాదత్తం చేస్తోందని అన్నారు. భూదందాపై విద్యార్థి నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హిల్ట్ పాలసీపై కౌన్సిల్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు నిలదీశారని కేటీఆర్ గుర్తుచేశారు. దాదాపు 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నారని కేటీఆర్ తెలిపారు. దాదాపు ఆ భూములన్నింటికీ రేవంత్ సోదరులు, అనుయాయులు ఒప్పందాలు చేసుకున్నారని పేర్కొన్నారు. లక్షన్నర గజం విలువ చేసే భూమికి 10 వేలు కడితే చాలని పాలసీ తెచ్చారని తెలిపారు. పారిశ్రామిక వాడల భూములను అమ్మి 4-5లక్షల కోట్ల కుంభకోణం చేయాలని చూస్తున్నాడని అన్నారు. అంబానీ, అదానీలను ఒకే దెబ్బకు క్రాస్ చేయాలని రేవంత్ రెడ్డి స్కెచ్ వేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి మనుమలు, మునిమలు కూర్చొని తిన్నా కూడా అరిగిపోని ఆస్తిని వెనకేసుకోవాలని ఈ స్కామ్‌కు తెరతీశాడని చెప్పారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలిచ్చిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపు కోర్టు ఆపింది.. మిగతావి ఎవరు ఆపారని ప్రశ్నించారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ముస్లింలందరికీ న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. ముస్లింలకు 4 వేల కోట్లు బడ్జెట్‌లో పెడతామని.. పెట్టలేదని మండిపడ్డారు. తెలంగాణపై బీఆర్ఎస్‌కు ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉండదని కేటీఆర్ అన్నారు. తెచ్చిన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని పేర్కొన్నారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. కాంగ్రెస్ అరాచకాలపై విద్యార్థి రణభేరీ మోగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. నాయకులు సమాజం నుంచి వస్తారు.. నాయకుల చుట్టూ తిరిగితే నాయకులు కారని వ్యాఖ్యానించారు.

# నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి డైరెక్టర్ (ఇఅండ్ఎం)





**అక్షర వేదం:నవంబర్ 25,రామగిరి**
యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్ (ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్) ఎం.తిరుమల రావు అన్నారు.వారు మంగళవారం సింగరేణి రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-1 లోని ఎస్ అండ్ డి,బేస్ వర్క్ షాప్,క్వారీలోని వ్యూ పాయింట్ లను సందర్శించి నడుస్తున్న పనులను పరిశీలించారు.తదుపరి సోలార్ ప్లాంట్ ను సందర్శించి పరిశీలించారు.డైరెక్టర్ ఇ అండ్ ఎం గా పదవి బాధ్యతలు చేపట్టి మొదటిసారి ఏరియాకు విచ్చేసిన సందర్భంగా జిఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు,ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు.అనంతరం ఓసిపి-2 ఉపరితల గనిని సందర్శించి వ్యూపాయింట్ నుండి క్వారీ లో నడుస్తున్న పనులను పరిశీలించారు.నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి తీసుకుంటున్న చర్యల గురించి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు వివరించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన ఓబి,బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో సాధించాలని,అందుకు కావలసిన చర్యలను, ప్రణాళికను రూపొందించుకోవాలని,యంత్రాలు ఎక్కువ సమయం ఉపయోగించినందుకు అందుబాటులో ఉండేలా చూడాలని,పని విధానాన్ని మెరుగుపరుచుకోవాలని పలు సలహాలు,సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్ బాబు,ఇంచార్జ్ ఎస్వోటుజిఎం బి.వి.సత్య నారాయణ,ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి పాంటింగ్,ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్రశేఖర్, మేనేజర్లు కె.వి.రామారావు, పాపయ్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ చేసిన జు వ్వాడి నరసింగరావు



**అక్షర వేదం/కోరుట్ల నవంబర్ 25:**
కోరుట్ల మండలం లోని యూసఫ్ నగర్ మెట్ పల్లి మండలం లోని చింతల పేట,చౌలమద్ది, గ్రామాల లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న కో రుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు. కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాంబర్ రోడ్డును మంగళ వారం నాయకులు ప్రజలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం అని ప్రజల అవసరాలకు అనుగు ణంగా అభివృద్ధి సంక్షేమ పథకాల ను చేపడుతోందన్నారు. అందులో భాగంగా ఇట్టి రోడ్డు గత ప్రభుత్వం లో మంజూరైన కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రాకపోవడం కాంగ్రెస్ పా ర్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వా త ప్రజా అవసరాల కోసం కాంట్రా క్టర్ తో మాట్లాడి రోడ్డు పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. అ నంతరం యూసఫ్ నగర్ చింతల పేట మరియు చౌలమద్ది గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి చీరల పం పిణీ చేపట్టారు.ఈ సందర్భంగా కో రుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరిట ఇందిర మ హిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

# పల్లె నుండి పట్టణం దాక యాదవులలో చైతన్యం తీసుకొ స్తాం

**- యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్**



**అక్షర వేదం/జగిత్యాల నవంబర్ 25:**
మారుమూల పల్లె నుండి ప్రసిద్ధి గాంచిన పట్టణం దాక యాదవ సం ఘ సమావేశాలు పెట్టి సభ్యత్వ న మోదు చేసి యాదవులలో చైత న్యాన్ని తీసుకొస్తామని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థా పక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు.సారంగాపూర్ మండలం బట్టపల్లి గ్రామ యాదవ సంఘ సభ్యుల సమావేశం నిర్వ హించారు ఈ సమావేశంలో జిల్లా ముఖ్య కార్యవర్గ సభ్యులు, పన్నా ల హరీష్ యాదవ్,బైరి మహేష్ యాదవ్, మోతుకు మహేష్ యాద వ్, స్వామి యాదవ్ లతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, స మస్యల పరిష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చిం చారు.అనంతరం బట్టపల్లి గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 31 మంది సభ్యత్వం తీసుకోగ వా రికి జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్య త్వ రసీదులందించిన జిల్లా అధ్య క్షుడు గనవేని మల్లేష్ యాదవ్ ఈ కార్యక్రమంలో బట్టపల్లి యాదవ సంఘ సభ్యులు మారం గట్టయ్య, కొమ్ము రాజయ్య, మారం రవి, పాలగాని మల్లేష్, మారం సతీష్, కొమురయ్య తదితరులు పాల్గొ న్నారు..

## టెట్ నుంచి మినహాయింపుకు పార్లమెంట్‌లో చట్ట సవరణకు కృషి చేయాలి

**- తపస్ హనుమకొండ జిల్లా శాఖ**



**(అక్షర వేదం ప్రతినిధి, హన్మకొండ)**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం, హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నేడు వరంగల్ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య గారిని కలసి టెట్ పై వినతి పత్రం సమర్పించనైనది. 2010కి ముందు సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినయింపుఇవ్వాలని, రాబోవు శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఉపాధ్యాయుల సమస్యలపై నివేదించాలని కోరనైనది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తిని వీరస్వామి గౌడ్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ సంగం శ్రీనివాస్ మరియు జిల్లా కమిటీ సీనియర్ సభ్యులు, సత్యనారాయణ రావు, రామకృష్ణ, ప్రతాపగిరి శ్రీనివాసు, అలిగిరెడ్డి రాజేందర్ రెడ్డి,వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.

## మహిళల స్వయం ఉపాధి కోసం శిక్షణ కార్యక్రమం




**అక్షర వేదం/మంథని,నవంబర్25:**
తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మంథని నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఏర్పాటు చేసిన 21 కుట్టు యంత్రాల శిక్షణా కేంద్రాలను అలీఫ్ అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రప్రెన్యూర్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్,తెలంగాణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమం మంగళవారం రోజున అధికారికంగా ప్రారంభించారు.మహిళా సంఘాల సభ్యులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ఈ శిక్షణ కార్యక్రమం15 రోజుల పాటు కొనసాగనుంది.ఈ శిక్షణ కోసం అలీఫ్ అధ్యక్షురాలు శ్రీమతి కనగంటి రమాదేవి కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీమతి మాధవీ లతా,ర్యాంప్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ ఖాసిం,కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు..

# ఐస్‌క్రీమ్ డోనట్‌లను ప్రారంభించిన అరుణ్ ఐస్‌క్రీమ్



**హైదరాబాద్, నవంబర్ 25 (అక్షర వేదం) :**
ఈ సీజన్‌లో అరుణ్ ఐస్‌క్రీమ్స్ నిజమైన పాలు, క్రీమ్‌తో తయారు చేసిన ఐస్‌క్రీంల శ్రేణికి పేరుగాంచిన కాసాటా స్లైస్, ఐకోన్, ఐబార్, స్పైరల్, బైట్స్, బాల్ ఐస్‌క్రీం, ఐస్‌క్రీం శాండ్‌విచ్, పుషప్ కాటన్ క్యాండీ వంటి ఐకానిక్ ఉత్పత్తులతో పాటు, దాని ప్రియమైన విందుల శ్రేణికి కొత్త చేరికగా అరుణ్ ఐస్‌క్రీమ్ డోనట్ ను పరిచయం చేసిందని ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కీలక ప్రాంతాల్లో నిర్వహించిన మార్కెట్ ట్రయల్స్‌లో వినియోగదారుల నుంచి సానుకూల స్పందన లభించిందని న్నారు. ఇటీవల అన్ని వయసుల వారిని ఆకర్షించే క్లాసిక్ ట్రీట్స్‌ను పునః రూపకల్పన చేసినట్లు తెలిపారు. కొత్త క్రాఫ్టింగ్ అనుభవాలను అందించడంలో నిబద్ధంగా ఉందని అన్నారు.

## లాంగ్ వాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్



**అక్షర వేదం:నవంబర్ 25,రామగిరి**
నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయని డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.వారు మంగళవారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు.అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన సమయంలో లాంగ్ వాల్ పనులను పూర్తి చేయడానికి తీసుకొంటున్న చర్యలను వివరించారు.అనంతరం డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ లాంగ్వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పురోగతి,4వ ప్యానెల్ తయారీ పనుల పై చర్చించారు.తదుపరి వారు గనిలోనికి వెళ్లి పాత లాంగ్ వాల్ పనులను,నూతన ప్యానల్ పనులను పరిశీలించారు.వారు మాట్లాడుతూ లాంగ్వాల్ సాల్వేజింగ్ పనులు నిర్దేశించిన సమయంలో పూర్తిచేసి,లాంగ్ వాల్ నుండి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని పలు సలహాలు,సూచనలు ఇచ్చారు.వారితో పాటు రామగుండం రీజనల్ సేఫ్టీ జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్,ఆర్ అండ్ డి విభాగం జనరల్ మేనేజర్ సి.హెచ్.వెంకటరమణ, రెస్క్యూ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాసరెడ్డి,ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య,ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ,ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్దన్,ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురాం,సర్వే అధికారి హన్మండ్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందనున్న జి.ఎం కు ఆత్మీయ సన్మానం



**అక్షర వేదం:నవంబర్ 25,రామగిరి**
మంగళవారం జి.ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పోరేట్ ఉపరితల గనుల (ఓ.సి.పి) ల విభాగం జనరల్ మేనేజర్ డి.వి.ఎస్.సూర్య నారాయణ రాజు ను డైరెక్టర్ (ఇ అండ్ ఎం) ఎం.తిరుమల రావు,రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు లు ఏరియాలోని వివిధ గనులు,విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి.వి.ఎస్.సూర్య నారాయణ రాజు సింగరేణి సంస్థలో 39 సంవత్సరాల 8 నెలల పాటు వివిధ ఏరియాలలో,వివిధ గనులు, విభాగాలలో,వివిధ హెూదాలలో విధేయతతో, అంకితభావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు.పలు సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖరబాబు,కె.యాదయ్య,ఎస్వోటుజిఎంలు బండి సత్య నారాయణ,బి.వి.సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్,ప్రవీణ్ వి ఫాటింగ్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వర రావు,రాజేంద్ర కుమార్, రాజారెడ్డి, సి.జె.సురేఖ,బి.సుదర్శనం, ఐలయ్య,చంద్ర శేఖర్, షబ్బీరుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కల సాకారం...!

**-రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంటు ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం...**
**-వేలాదిమంది యువతకు ఉపాధి అవకాశాలు...**
**-గోదావరిఖనిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు...**



**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్ 25**
హైదరాబాదులో మంగళవారం జరిగిన మంత్రివర్గ క్యాబినెట్ సమావేశంలో రామగుండంలో ఎనిమిది వందల మెగావాట్ల సామర్థ్యం కలిగిన కొత్త విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనితో రెండు సంవత్సరాలుగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కల సాకారమైంది. తద్వారా పారిశ్రామిక ప్రాంతంలో అర్హత కలిగిన యువతకు ఉపాధి అవకాశాలు కలిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని పట్టణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్, దీటి బాలరాజు మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా రామగుండంలోని బి- పవర్ హౌస్ లో 800 మెగావాట్ల కొత్త విద్యుత్ ప్లాంటు ఏర్పాటు కోసం ఎమ్మెల్యే చేసిన ప్రయత్నం సాకారమైందని అన్నారు. రామగుండం కు భవిష్యత్తులో మహార్దశ ఉందని పేర్కొన్నారు. ఇటీవల 900 కోట్లతో నియోజకవర్గంలో ఎమ్మెల్యే సారధ్యంలో అన్ని విధాల అభివృద్ధి పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. కొత్త విద్యుత్ ప్లాంటు పూర్తి అయితే స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేతగానితనంతో ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు. చిల్లర మాటలతో ప్రజలను మభ్య పెట్టారని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బిజెపి పార్టీలు ఉనికి కోసం నిరసన కార్యక్రమాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలే వారికి బుద్ధి చెప్తారని హితువు పలికారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులతో పాటు స్థానిక మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు.

## నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై కలిసికట్టుగా జేఏసి



**అక్షర వేదం:నవంబర్ 25,రామగిరి**
మంగళవారం ఉదయం నల్ల బ్యాడ్జీలతో నిరసన, కార్యక్రమంలో భాగంగా ఆర్జీ త్రీ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ యం ఆర్ సి రెడ్డి అధ్యక్షతన అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని జేఏసి ఆధ్వర్యంలో అన్ని గనులు ఓసిపి1,ఓసిపి 2,ఏ ఎల్ పి,డిపార్ట్మెంట్లు వద్ద మేనేజ్మెంట్ కు మెమోరండం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి,సిఐటియు బ్రాంచ్ సెక్రెటరీ కొమురయ్య, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగేల్లి సాంబయ్య హాజరు అయ్యారు.ఈ సందర్భంగా కేంద్రం అమలు చేస్తున్న 4 లేబర్ కోడ్లను బేషరతుగా రద్దు చేయాలి,29 కార్మిక చట్టాలను యదావిధిగా కొనసాగించాలి,కార్మిక సంఘాల పాత్ర లేని చట్టాల మార్పు, సవరణలను వ్యతిరేకిద్దాం అని మెమోరండంలో పేర్కొన్నారు.

## మూడు సంక్లిష్టమైన రోబోటిక్ గైనకాలజీ శస్త్రచికిత్సలు చేసిన కేర్

**-సింగపూర్, దుబాయ్, భారత్ రోగులకు ఒకే రోజులో శస్త్రచికిత్సలు**



**హైదరాబాద్, నవంబర్ 25 (అక్షర వేదం) :**
మూడు సంక్లిష్టమైన రోబోటిక్ గైనకాలజికల్ శస్త్రచికిత్సలను ఒకే రోజు ముగ్గురు సింగపూర్, దుబాయ్, భారత్ దేశాలకు చెందిన మహిళలకు బంజారా హిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్‌లో విజయ వంతంగా నిర్వహించినట్లు కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజూ ఎస్.నాయర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ శస్త్రచికిత్సలన్నింటినీ పద్మశ్రీ అవార్డు గ్రహీత, అంతర్జాతీయ ఖ్యాతి గన్న రోబోటిక్ సర్జన్ డాక్టర్ మంజుల అనగాని నేతృత్వంలో నిర్వహించారు. ఒకే శస్త్రచికిత్సలో అత్యధిక ఫైబ్రాయిడ్‌లను తొలగించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన వైద్య నైపుణ్యం ఆమె ప్రత్యేకతగా నిలిచిందని అన్నారు. రోబోటిక్స్ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఇది ముఖ్యమైన ముందడుగని అన్నారు. ప్రత్యేకంగా మహిళల ఆరోగ్య సేవల్లో తమ ప్రతిష్టను ప్రపంచ వ్యాప్తంగా విస్తరించుకునే సందర్భంలో ఈ విజయం గర్వకారణంగా నిలిచిందని ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు.

## కొత్త లేబర్ కోడ్లను సాధారణంగా స్వాగతించిన భారతీయ మజ్దూర్ సంఘ్




**అక్షర వేదం:నవంబర్ 25,రామగిరి**
మంగళవారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బి ఎం ఎస్ ఆర్ జి త్రీ ఏరియా ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్ అధ్యక్షతన బిఎంఎస్ ఆర్జీ త్రీ ఆఫీస్ నందు కేంద్రం ప్రవేశపెట్టినటువంటి నాలుగు లేబర్ కోడ్స్ ని స్వాగతిస్తూ సమావేశం నిర్వహించబడింది ఈ సమావేశం కు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బి ఎం ఎస్ ప్రధాన కార్యదర్శి యతి పతి సారంగపాణి మాట్లాడుతూ భారతీయ మజ్దూర్ సంఘ్ యొక్క అభిప్రాయం కార్మిక వర్గానికే మొదటి ప్రాధాన్యత ఇస్తు రాజకీయాలకు దూరంగా ఉంటుంది.కమ్యూనిస్టు పార్టీలు కార్మికులను రాజకీయాల అవసరం కోసం వినియోగించుకోవడం వల్ల అభిప్రాయానికి పూర్తిగా భిన్నంగా ఉంటుంది.బి యం ఎస్ ఈ కొత్త లేబర్ కోడ్లను సాధారణంగా స్వాగతించింది మరియు ఇది కార్మిక సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చారిత్రక చర్యగా అభివర్ణించింది.

## రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి: బొంకూరి మధు






**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్ 25**
ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటెబుల్ ట్రస్టు ఆద్వర్యంలో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నామని బొంకూరి మధు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పులి మోహన్ తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. భారత రాజ్యంగం బాబా సాహెబ్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యంగం అమలులోకి వచ్చి 76 సం?లు గడుస్తుంది. ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్యారేషన్ పరిధి 60 డివిజన్లతో పాటు పెద్దపల్లి జిల్లాలో 14 మండలాలు 3 మున్సిపల్ లలో బాబా సాహెబ్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యంగం అమలు జరిగిన నవంబబర్ 26 నుండి డిసెంబర్ 6వ తేది వరకు రాజ్యంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. 26న రామగుండం మునిసిపల్ కార్పోరేషన్ ఆఫీస్ ముందుగల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు, పంచి ప్రారంబిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొర్రె రమేష్, కొంకటి లక్ష్మణ్, కాంపెల్లి సతీష్, రామస్వామి,గద్దల శశి భూషన్, బుడిద మహేందర్, పంజా ఆశోక్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ‘ఖని’లో అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం

**- అధికారులను సస్పెండ్ చేయాలి**



**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్ 25**
పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పట్ల ప్రొటోకాల్ పాటించని అధికారులను సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ సీనియర్ లీడర్ కామ విజయ్ డిమాండ్ చేశారు. మంగళవారం విజయ్ ఆధ్వర్యంలో గోదావరిఖని మున్సిపల్ తీన్ రస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగంలో చట్టాలకు అనుగుణంగా అధికారులు వ్యవహరించాలని, ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధికి కనీసం ప్రొటోకాల్ పాటించకపోవడం పెద్ద నేరమని ఆయన అన్నారు. ఎంపీ వంశీకృష్ణ విషయంలో పదేపదే ప్రొటోకాల్ ఎందుకు తప్పుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకమీదట ఎంపీ వంశీకృష్ణను చిన్నచూపు చేస్తూ సహించేది లేదని ఆయన హెచ్చరించారు. కాక వెంకట స్వామి కుటుంబం పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, అలాంటి కుటుంబం పట్ల వివక్ష తగదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లీడర్లు తిప్పారపు మధు, జావెద్, ముచ్చకుర్తి మహేష్, శ్రావణ్, శేఖర్, శ్రీకాంత్, సర్దార్, అల్తాఫ్, వినోద్, రవి, రాజ్మహ్మద్, దినేష్, శ్రీనివాస్, విజయ్, రాజు, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన: సిఎంఓఏఐ.

**- పీఆర్పీ బకాయిల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని కోరిన సింగరేణి అధికారుల సంఘం**



**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్25**
సింగరేణి యాజమాన్యం పిలుపు మేరకు, ఆధికారుల సంఘం సెంట్రల్, అన్ని ఏరియాల ప్రతినిధులు, హైదరాబాద్ లో యాజమాన్యం తో మంగళవారం సమావేశమయ్యారు. అనంతరం కోల్ బెల్ట్ ఏరియా మంత్రులు & ఎమ్మెల్యే లను కలువాలనే నిర్ణయం మేరకు మంత్రి శ్రీధర్ బాబు ని కలసి వేతనాల్లో భాగమైన పిఆర్పి బకాయల చెల్లింపు కు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే యాజమాన్య సూచనతో రిలే నిరాహారదీక్ష కార్యక్రమాలను 30 వతేది వరకు వాయిదా వేసినట్లు అధికార సంఘం నాయకులు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో టి.లక్ష్మీపతి గౌడ్ ప్రెసిడెంట్, పెద్ది నర్సింహులు జనరల్ సెక్రటరీ, పొనుగోటి శ్రీనివాస్ వైస్ ప్రసిడెంట్, అన్ని ఏరియా ప్రసిడెంట్స్, జనరల్ సెక్రెటరీ లు, కె.వెంకటేశ్వర్ రెడ్డి, నజీర్, పంతులు, శివ ప్రసాద్, కోలా మల్లేష్, కోలా శ్రీనివాస్, పి.నరేష్, మదన్ నాయక్, వర్ధన్, మహేందర్, ఉపేంద్రబాబు, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు పల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు ముగ్గు పోసిన ఏ ఇ



**అక్షర వేదం/ మహాముత్తారం, నవంబర్ 26:**
మహా ముత్తారం మండలంలోని ములుగు పల్లి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా కటకం సమ్మయ్య లబ్ధిదారుని ఇంటికి సంబంధించిన మెజర్మెంట్స్ వేసి ముగ్గు పోయడం జరిగింది.లబ్ధిదారునికి సంబంధించిన ఫోటో తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల ఏ ఈ మరియు కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామ ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆధునిక కాలంలో సాంకేతిక విద్య అవసరమన్న రిటైర్డ్ ప్రిన్సిపాల్ అంబరీష్



**అక్షర వేదం/మంథని,నవంబర్ 25:**
మంథనిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం రోజు దాతలు అందజేసిన అంబరీష్ కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తాను ఈ కళాశాలలోనే ప్రిన్సిపల్ గా పనిచేసి పదవి విరమణ చేశానని,తాను చిట్ట చివరగా పనిచేసిన కళాశాలకు ఏదో ఒకటి చేయాలని ఉద్దేశంతో దాతలను సంప్రదించగా పది కంప్యూటర్లను అందజేశారన్నారు.వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సాంకేతిక రంగంలో దూసుకెళ్లాలన్నారు.కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ సలీం మాట్లాడుతూ తన గురువు గారైన అంబరీష్ విద్యార్థిలకు ఎంతో ఉపయోగకరమైన కంప్యూటర్లను అందించడంలో కీలక భూమిక పోషించారన్నరు.తమ కళాశాలకు కంప్యూటర్లు అందజేసిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ శ్రీరామబట్ల అనిరుద్,వ్యాపారవేత్త వడివేల్ సేవాచి,టెక్నికల్ ఇంజనీర్ ప్రశాంత్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా నవజ్యోతి పాఠశాల రిథం-2025

**-ఆకట్టుకున్న విద్యార్థుల ఆటా-పాట**
**-విలువలతో కూడిన విద్యను అందించడం అభినందనీయమన్న కూన శ్రీశైలం గౌడ్**
**-క్రమశిక్షణకు మారు పేరుగా నవజ్యోతి నిలుస్తుందన్న సీఐ గడ్డం మల్లేష్**






**మహీపాల్ రెడ్డి, ప్రత్యేక ప్రతినిధి, నవంబర్ 25**
నేటి సమాజంలో చదువు అంటే కేవలం పుస్తకాలకే పరిమితం కాదని... విద్యార్థులను ఆట-పాటల్లోనూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నవజ్యోతి పాఠశాల రిథం-2025 కార్యక్రమం నిరూపించింది. విద్యార్థుల జీవితాల్లో... జీవిన జ్యోతిని వెలిగించడమే లక్ష్యంగా... నవజ్యోతి ప్రారంభమై... నలభై ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా... 40వ వార్షికోత్సవ వేడుకలు వినూత్నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, చింతల్ కార్పొరేటర్ రఫీ, కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారి జెమిని కుమారి, జీడిమెట్ల సీఐ మల్లేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండల విద్యాధికారి జెమిని కుమారి మాట్లాడుతూ... గత నలభై ఏళ్లుగా ఒక విద్యా సంస్థను... విలువలతో నిర్వహిస్తున్నందుకు...నవజ్యోతి పాఠశాల అధినేత మలిరెడ్డి ఇందిరా రవీందర్ రెడ్డిని అభినందించారు. జీడిమెట్ల సీఐ మల్లేష్ మాట్లాడుతూ... నేను ఇక్కడ ఛార్జింగ్ తీసుకున్న తర్వాత... ఒక్క ఫిర్యాదు కూడా రాకపోవడం అభినందనీయం అన్నారు. నవజ్యోతి పాఠశాలలో విలువలతో కూడిన విద్యను అందిస్తూనే... ఎన్సీసీ ప్రోగ్రాం కూడా నిర్వహించడం విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... నవజ్యోతి పాఠశాల వ్యవస్థాపకులు ఇందిరా రవీందర్ రెడ్డి నిర్వహణ నైపుణ్యం ఎంతో గొప్పదని అన్నారు. ఇందిరా మేడం ఎన్నో ఒడిదుడుకులను ఓర్చుకొని... సమస్యలు ఎదురైనా... చిరునవ్వుతోనే 40 ఏళ్లుగా పాఠశాలను నిర్వహించడం... చిన్నారును పోటీ ప్రపంచానికి ధీటుగా తీర్చిదిద్దడం చాలా గొప్ప విషయం అన్నారు. కుత్బుల్లాపూర్ మండల గుర్తింపు పాఠశాలల అధ్యక్షుడు బీ శివయ్య మాట్లాడుతూ... ఎంత పోటీ ఉన్నా... పోటీ ప్రపంచానికి ధీటుగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఇందిరారెడ్డిని అభినందించారు. కార్పొరేటర్ రఫీ మాట్లాడుతూ... ఒక మంచి పాఠశాల మా డివిజన్ లో ఉండడడం సంతోషమని...ఒక విద్యా సంస్థను విజయవంతంగా నిర్వహించడం సామాన్య విషయం కాదని...ఇందుకు ఇందిరా మేడం కృషి ఎంతో ఉందన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన మాథ్స్ టీచర్ మారుతిని స్మరించుకున్నారు. సాయి నిఖేతన్ పాఠశాల అధినేత శ్రీకాంత్ మాట్లాడుతూ... పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చాలా బాగున్నాయని... విద్యార్థులను అభినందిస్తూ... వారిని ప్రోత్సహించిన టీచర్లను కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు... దేశ భక్తిని, సంస్కృతి- సంప్రదాయాలను కళ్లకు కట్టాయి. అనంతరం గత సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. విశ్రాంత ఆల్ ఇండియా రేడియో అధికారి, సీనియర్ రచయిత సీఎస్ రాంబాబు వ్యాఖ్యానం... సందర్భానికి తగిన చమక్కులతోఆహుతులను అలరించింది. ఈ కార్యక్రమంలో ఆదర్శ నగర్ అధ్యక్షుడు రాములు, పట్వారీ ఎన్క్లేవ్ వైఎంఎస్ కాలనీ అధ్యక్షుడు మునీందర్, మాధవ రెడ్డి, నావజ్యోతి పాఠశాల అకాడమీ డైరెక్టర్లు ఆదిత్య కృష్ణ, రూపాంజలి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రూప్ 2 పై కోర్టుకు వెళ్లిన 45 మంది అభ్యర్థులకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగాలు కల్పించాలి.

**- ఎంపీ ఆర్ కృష్ణయ్య..**



**అక్షర వేదం, హైదరాబాద్:**
గ్రూప్ 2 పై కోర్టుకు వెళ్లిన 45 మంది అభ్యర్థులకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెంటనే ఉద్యోగాలు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. సూపర్ న్యూమరి పోస్టులు క్రియేట్ చేసి పిటిషన్లకు ఇవ్వాలని కోరారు. మంగళవారం విద్యానగర్ లోని బీసీ భవన్ లో బీసీ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, ఓయూ జేఏసీ అధ్యక్షులు ఇంద్ర నాయక్ అధ్యక్షతన విద్యానగర్ బిసి భవన్ లో కోర్టుకు వెళ్లిన గ్రూప్ 2 అభ్యర్థులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ 2015 16 సంవత్సరములో గ్రూప్ 2 పరీక్షల్లో అవుకతవకలు జరిగాయని 45 మంది అభ్యర్థులు కోర్టుకు వెళ్లారన్నారు. సుమారు 10 సంవత్సరాలుగా ఈ అభ్యర్థులు నష్టపోతున్నారని ప్రభుత్వం పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రత్యేక చొరవ చూపి కేసు వేసిన 45 మంది గ్రూప్ 2 అభ్యర్థులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే గ్రూప్ ద్వారా ఎంపికైన అభ్యర్థులు పది సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు చేస్తున్నారని కోర్టు ఆదేశాల పేరిట వారిని ఇబ్బంది పెట్టకుండా కేసు వేసిన 45 మంది అభ్యర్థుల సమస్యను పరిష్కరించాలని కోరారు. టీజీపీఎస్సీ తప్పిదాల కారణంగా గ్రూప్ 2 అభ్యర్థులను ఇన్ని సంవత్సరాలుగా ఇబ్బందులకు గురి చేయడం సరికాదని సూచించారు. ఈ సమావేశంలో అనంతయ్య, జిల్లపల్లి అంజి, సుజాత రెడ్డి, ఇందిరా, మాధవి, శివకుమార్, మానస, శ్రీవాణి, బాలాజీ, అలివేలు లక్ష్మీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పీజీ కళాశాలలో స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం




**అక్షర వేదం/గోదావరిఖని,నవంబర్25:**
గోదావరిఖని యూనివర్సిటీ పీజీ కళాశాల ఎంబీఏ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టిపిసి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలన్నారు. విలువలతో కూడిన జీవితాన్ని గడపాలని సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి కి చెందిన హెచ్ఆర్ విభాగాధిపతి బిజయ్ కుమార్ సిగ్దర్ మాట్లాడుతూ వ్యాపార ప్రపంచంలో మేనేజ్మెంట్ విద్యార్థులకు ఫైనాన్స్ మార్కెటింగ్ హెచ్ఆర్ విభాగాలలో ఉన్నటువంటి ఉద్యోగ అవకాశాలను వివరించారు. అదేవిధంగా ఎన్టిపిసి రామగుండం చెందిన ఏజీఎం రావత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణను పెంపొందించుకోవాలని ఉద్యోగిత లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ మనోహర్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో గత 25 సంవత్సరాలుగా పీజీ కళాశాలలో ఎంబీఏ కోర్స్ నిర్వహిస్తున్నామని కళాశాలలో ఎంబీఏ పూర్తి చేసుకున్నటువంటి విద్యార్థులు కార్పొరేట్ రంగంలో వివిధ స్థాయిలో పనిచేస్తున్నారని,పీజీ కళాశాలలో అత్యుత్తమ బోధన కోసం అయినటువంటి అవస్థాపన సౌకర్యాలు కల్పిస్తున్నామని విద్యార్థుల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ రవి, డాక్టర్ అంబిక,డాక్టర్ రఘుపతి,రమ్య,డాక్టర్ సుధా, అనిల్ కుమార్,రవీందర్ శ్యాంప్రసాద్,జ్యోతి,ఎంబీఏ, ఎం కామ్,ఎంసీఏ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు..

# మహబూబాబాద్ జిల్లాలో 3 విడతల్లో ఎన్నికలు



**అక్షర వేదం /మహబూబాబాద్ జిల్లా :- నవంబర్ 25.**
మహబూబాబాద్ జిల్లాలోని 482 పంచాయితీల ఎన్నికలను మూడు దశల్లో నిర్వహించనున్నారు మొదటి దశలో గూడూరు ఇనుగుర్తి కేసముద్రం మహబూబాబాద్ నెల్లికుదురులోని 155 పంచాయతీలకు నిర్వహించనున్నారు రెండవ దశలో బయ్యారం చిన్నగూడూరు దంతాలపల్లి గార్ల నరసింహులపేట పెద్దవంగర తొర్రూర్ లోని 158 పంచాయతీలకు నిర్వహించనున్నారు మూడవ దశలో డోర్నకల్ గంగారం కొత్తగూడ కురవి మరిపెడ సిరోలు మండలాల్లోని 169 పంచాయతీలకు జరుగనున్నాయి

కొర్ని సురేష్....
డోర్నకల్ నియోజకవర్గ
యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు

# ఈ శ్రమ్ పోర్టల్ లో భవన నిర్మాణ కార్మికులు పేరు నమోదు చేసుకోండి



**అక్షర వేదం/మంథని,నవంబర్25:**
పెద్దపల్లి జిల్లాలోని భవన నిర్మాణాల్లో పనిచేసే కార్మికుల కోసం రెవెన్యూ డివిజన్ ల పరిధిలో నవంబర్ 24 నుండి,డిసెంబర్ 3 వరకు పది రోజులపాటు అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు మంథని సహాయ కార్మిక అధికారి రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన సదస్సులలో భవన,ఇతర నిర్మాణ కార్మికుల రిజిస్ట్రేషన్,రెన్యువల్, ఫిర్యాదుల స్వీకరణను చేపట్టారు. మంథని పరిధిలోని భవన,ఇతర నిర్మాణ కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సదస్సుల వివరాల కోసం 9492555248 సంప్రదించి సదస్సులను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ .

**- ఇందిరమ్మ ప్రభుత్వం ఇంటింటా ఆనందాల వేడుక.**



**అక్షర వేదం/భాల్ని ధర్మారం గ్రామం ,మరిపెడ మండలం :-నవంబర్ 25.**
ఇందిరమ్మ ప్రభుత్వం ఇంటింటా ఆనందాల వేడుక. ప్రజా పాలన ఇది ప్రజల పాలన కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ యువనాయకులు బండారి వెంకన్న మరియు బండ మధుసూదన్ రెడ్డి అని కీర్తించారు. ప్రజాపాలన ప్రారంభం అయిన క్షణం నుంచి ప్రజలు కోసం అహర్నిశలు పనిచేస్తుంది. నేడు భాల్ని ధర్మారం గ్రామం లో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డిప్యూటి స్పీకర్ జాటోత్ రాంచంద్రునాయక్ ఆదేశానుసారం గ్రామ పంచాయతీ కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శి సమక్షంలో గ్రామ స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం ద్వారా చీరలు పంచడం జరిగింది. కుమ్మరికుంట్ల ఉప్పలయ్య మరియు కూరాకులా శ్రీకళ సంఘాల లీడర్ల ఆధ్వర్యంలో గ్రామం లోని మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కుమ్మరికుంట్ల సీతమ్మ,కట్టెబోయిన గంగమ్మ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూకల పున్నారెడ్డి ,ముస్కుల స్వామి ,దేవయ్య ,కుమ్మరికుంట్ల వెంకన్న ,ముస్కుల వెంకన్న తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .

## భాల్ని ధర్మారం గ్రామం లో నూతన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డిప్యూటి స్పీకర్.



**అక్షర వేదం/భాల్ని ధర్మారం గ్రామం, మరిపెడ మండలం:-నవంబర్ 25.**
నేడు ఉదయం భాల్ని ధర్మారం గ్రామం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డిప్యూటి స్పీకర్ జాటోత్ రాంచంద్రునాయక్ చేతుల మీదుగా ప్రారంభం అయింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యుగేందర్ రెడ్డి, స్నేహ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల అభినవ్ రెడ్డి, మరిపెడ పీ.ఎ.సి.ఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి పలువురు ముఖ్య అతిథిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం ఇంటింటా ఆనందాల హరివిల్లు. ప్రభుత్వం సన్నాలకు బోనస్ అందించడం జరుగుతుంది. అలాగే రైతు భరోసా ద్వారా పేద రైతుల కన్నీళ్లు తుడిచి వారి ముఖం లో చిరునవ్వులు పూయించింది. మీ అందరికీ తెలుసు మన ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే రుణమాఫీ అత్యంత అద్భుతమైన రీతిలో చేయడం జరిగింది. ఇంకా పది యేండ్లు మన ప్రభుత్వం ఉంటుంది మీరు ఆశీర్వాదిస్తారు అని ఎమ్మెల్యే అన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో వ్యవసాయ అధికారి వీరాసింగ్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ యువనాయకులు బండారి వెంకన్న మరియు బండ మధుసూదన్ రెడ్డి , నూకల పున్నారెడ్డి,కుమ్మరి కుంట్ల వెంకన్న ,మక్కల యల్లయ్య ,నసర్ల లింగమల్లు,మక్కల పిచ్చయ్య,ముస్కుల స్వామి, దేవయ్య,గంగరబోయిన రమేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో టెట్ పై వచ్చే పార్లమెంటు సమావేశంలో 2009 విద్యా హక్కుచట్టం లో సవరణలు తెచ్చి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి చేస్తున్న వరంగల్ జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకట రమణ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఉప్పుల సతీష్, జిల్లా బాధ్యులు ఆకుల శేఖర్ .

# ప్రమాదాల నివారణకు శాశ్వత పరిష్కారం కోరుతూ మున్సిపల్ కమీషనర్‌ను కలిసిన చిలువేరు అభి గౌడ్

**అక్షర వేదం /హన్మకొండ, మున్సిపల్ కార్యలయం:-నవంబర్ 25.**
హనమకొండ నుండి జనగామకు వచ్చే దారిలో ఉన్న మొరిపై రోడ్డు కుంగిపోవడం వలన బారికేడ్లు ఏర్పాటు చేసినప్పటికీ, రాత్రి సమయంలో సరిగా కనపడక ఇప్పటికే మూడు ప్రమాదాలు జరిగాయి. గతంలో మున్సిపల్ కమిషనర్ స్పందించి గుంతలు పూడ్చుడానికి రెండుసార్లు సిమెంట్ వేసినప్పటికీ, ఆ ప్యాచ్‌లు తిరిగి కుంగిపోవడం వలన ఇది తాత్కాలిక పరిష్కారం మాత్రమే అని స్పష్టమవుతోంది. దీనికి తోడు, ఆ మార్గంలో రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలగకపోవడం అనేది ప్రమాదాలకు మరో ప్రధాన



కారణంగా మారుతోంది అని మున్సిపల్ కమీషనర్ కి మరియు జనగామ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకవేలడం జరిగింది. .తక్షణమే మున్సిపల్ కమీషనర్ , డీఈకి ఫోన్ చేసి విధి దీపల గురించి మాట్లాడడం జరిగింది. ప్రజా పాలనలో భాగంగా, గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యను తక్షణమే పరిగణించి, శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు ప్రారంభించాలని, తద్వారా ప్రజల ప్రాణాలను, ప్రయాణ భద్రతను కాపాడాలని తెలియజేసారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మన ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుండాలని ఆశిస్తున్నాను.




**సోహం రోబోటిక్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోబోటిక్స్ పై శిక్షణ**

# మానవీయ ప్రపంచంలో మానసిక ప్రశాంతతతో ఒత్తిడిని జయించవచ్చు

**అక్షర వేదం/మంథని,నవంబర్25:**
మానవ దైనందిన జీవితంలో మానసిక ప్రశాంతత అత్యంత ముఖ్యమనీ వెల్నెస్ ట్రైనర్,మంథని అగ్రికల్చర్ ఏడిఏ అంజనీ అన్నారు.మంగళవారం రోజున మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో అంజని మిశ్ర మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.తమ జీవితంలో తీసుకునే నిర్ణయాల్లో ఏర్పడే గందరగోళంతోనే ఇలాంటి పరిస్థితి ఉంటుందన్నారు.ఎప్పుడైతే మానసికంగా ప్రశాంతత అలవాటు అవుతుందో అప్పుడు తాము తీసుకున్న నిర్ణయంపై ఓ అంచనా ఉంటుందని, ఆవేశంలో తీసుకునే నిర్ణయాలు ఇబ్బందులకు దారి తీస్తాయన్నారు.తల్లిదండ్రులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారిని ఇబ్బందులు గురి చేసే విధంగా ప్రవర్తించవద్దని సూచించారు.నిత్యం సాధన ద్వారా



మనసును అదుపులో ఉంచే విధంగా ప్రాక్టీస్ చేస్తే ఎంత పెద్ద సమస్యనైనా వెల్నెస్ ట్రీట్మెంట్ ద్వారా పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు.కృతజ్ఞత అనేది ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని తమకు సహకరించిన ప్రతి ఒక్కరి పట్ల అదే భావంతో మెలగాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సయ్యద్ సలీం,స్టూడెంట్ కౌన్సిలర్ ఎల్ ఆర్ కే రెడ్డి,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు..

## సరదా సంభాషణ...సి.హెచ్.శ్రీనివాస్ తో డోర్నకల్ ఎమ్మెల్యే మరియు డిఎస్.ఎఫ్.ఐ డాక్టర్.వివేక్



**అక్షర వేదం/కురవి మండల కేంద్రం:- నవంబర్ 25.**
..కురవి మండలకేంద్రంలో పలు కార్యక్రమాలకు హాజరైన సందర్భంగా ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్, డిఎస్ఎఫ్ఐ జాతీయఅధ్యక్షుడు డాక్టర్ వివేక్ లతో టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్.. సరదా సంభాషణ...

# రామగుండం నియోజకవర్గంలో 14న సర్పంచ్ ఎన్నికలు..

**పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో మోగిన నగారా..!**

**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్ 25**
రామగుండం నియోజకవర్గం లోని పాలకుర్తి అంతర్గా మండలాల్లో సర్పంచ్ ఎన్నికల నగారా మోగింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. నియోజకవర్గంలో జరిగే సర్పంచ్ ఎన్నికలు డిసెంబర్ 14న జరగనున్నాయి. పాలకుర్తి మండలంలోని గ్రామాలకు 16సర్పంచ్, 156




వార్డు సభ్యులకు, అలాగే అంతర్గాం మండలంలోని 15 గ్రామ పంచాయతీలు, 132 వార్డు సభ్యులకు ఎన్నికల నిర్వహించనున్నారు. నేటి నుండి ఎన్నికల కోడ్ అమలులోకి రాగా అభ్యర్థులు ప్రధాన రాజకీయ పార్టీలు వారి మద్దతుదారులను రంగంలోకి దించి బలాబలాలను వేరే వేసుకుంటున్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ఇప్పటికే పలువురు అభ్యర్థులు వారి వారి ప్రచారాలు ముమ్మరం చేశారు. ఏది ఏమైనా గ్రామపంచాయతీ ఎన్నికలు రాజకీయ పార్టీలు ప్రధానంగా ప్రభుత్వ పార్టీ ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.

# మహబూబాబాద్ జిల్లాలో 3 విడతల్లో ఎన్నికలు

**అక్షర వేదం /మహబూబాబాద్ జిల్లా :-నవంబర్ 25.**
మహబూబాబాద్ జిల్లాలోని 482 పంచాయతీలకు ఎన్నికలను 3 దశల్లో నిర్వహించనున్నారు.




**మొదటి దశలో**
గూడూరు, ఇనుగుర్తి, కేసముద్రం, మహబూబాబాద్, నెల్లికుదురులోని 155 పంచాయతీలకు నిర్వహించనున్నారు.

**2వ దశలో**
బయ్యారం, చిన్నగూడూరు, దంతాలపల్లి, గార్ల, నర్సింహులపేట, పెద్ద వంగర, తొర్రూర్ లోని 158 పంచాయతీలకు నిర్వహించనున్నారు.

**3వ దశలో**
డోర్నకల్, గంగారం, కొత్తగూడ, కురవి మరిపెడ, సీరోలు మండలాల్లోని 169 పంచాయతీలకు జరుగనున్నాయి.

# వింతగా అనిపించదా? చదవండి చూద్దాం

**ఆధార్ కార్డు-పాన్ కార్డుతో లింక్ చేశారు, కానీ ఆధార్ కార్డు మాత్రం ఓటర్ ఐడి కార్డుతో ఇంకా లింక్ కాలేదు**

**అక్షర వేదం /మహబూబాబాద్ జిల్లా:-నవంబర్ 25.**




ఆధార్ కార్డు- రేషన్ కార్డుతో లింక్ చేశారు,
ఆధార్ కార్డు -బ్యాంక్ అకౌంట్‌తో లింక్ చేశారు,
ఆధార్ కార్డు-స్కూల్ పరీక్షలతో లింక్ చేశారు,
ఆధార్ కార్డు -గ్యాస్ సిలిండర్‌తో లింక్ చేశారు,
ఆధార్ కార్డు -మొబైల్ నంబర్‌తో లింక్ చేశారు,
ఆధార్ కార్డు -ఆఫీస్ హాజరుతో లింక్ చేశారు,
ప్రతి ప్రభుత్వ పథకానికి ఆధార్ తప్పనిసరని చేశారు
కానీ ఆధార్ కార్డు మాత్రం ఓటర్ ఐడీ కార్డుతో ఇంకా లింక్ కాలేదుఎందుకు?ఎందుకంటే మన రాజకీయ నాయకులు చాలా తెలివైన వాళ్లు! ఒకవేళ ఆధార్-ఓటర్ ఐడీ లింక్ అయితే,
ఒకే వ్యక్తి ఎన్నో పేర్లతో ఓటు వేయడం ఆగిపోతుంది.
నకిలీ మరియు డుప్లికేట్ ఓట్లు పూర్తిగా మాయం అవుతాయి
ఎలాగైతే రేషన్ కార్డుల్లో నకిలీ పేర్లు తొలగించబడ్డాయో అలాగే.
పాన్ లింక్ చేయకపోతే ప్రభుత్వం ?10,000 జరిమానా వేస్తుంది
అయితే ఓటుకు మాత్రం ఎందుకు తప్పనిసరి చేయట్లేదు?
లాక్‌డౌన్ సమయంలో మనం టీకా తీసుకున్నప్పుడు
ఆధార్ వెంటనే లింక్ అయ్యింది కదా!
అయితే ఎన్నికల సంఘం గుర్రం ఇంకా ఎందుకు నిలబడి ఉంది?
ఇదేనా "శుభ్ర భారత్"?
ఇదేనా పారదర్శక ప్రభుత్వం?
ఇకనైనా లేవండి ఓటరులారా!

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పట్టాల పంపిణీ కార్యక్రమం



**పెద్దవూర, అక్షర వేదం**
నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేకల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నాయన వాణికుంట గ్రామం మరియు తండాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గుర్తు చేశారు పేదల సొంతింటి కల నెరవేరుతుంది. సన్న బియ్యం రెండు లక్షల రూపాయలు రుణమాఫీ వడ్డీ లేని రుణాలు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్ల విద్యుత్తు నిరుద్యోగులకు ఉద్యోగాలు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ కొత్త రేషన్ కార్డులు ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేసిందని త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని అధిక మెజారిటీ స్థానాలు గెలుపొందుతారు అని కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులుకు ప్రతి ఒక్కరికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దవూర పాక్స్ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రమావత్ పాండు నాయక్ రాఘవరెడ్డి బొల్లిగొల్ల లింగయ్య చిమట వెంకటేశ్వర్లు కొట్టే మల్లేష్ మేకల శివశంకర్ జనపాటి సతీష్ రాజారాం నాయక్ కొట్టే వెంకటయ్య కొట్టే శంకరయ్య చందు నాయ మేకల నాగరాజు పులి రవి రమేష్ నాయక్ కొట్టే సాయికుమార్ రమేష్ నాయక్ మేకల లింగయ్య వినోద్ నాయక్ పులి రామారావు లక్ పతి శ్రీను ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదుపరులు పాల్గొన్నారు.